జాతీయ తెలుగు దినపత్రిక

ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

మహబూబ్‌నగర్

నాగర్ కర్నూల్, వనపర్తి
జోగులాంబ గద్వాల
నారాయణపేట

గురువారం, మే 28, 2026 పేజీలు :7








## ఆడబిడ్డల సంక్షేమం - రైతుల అభ్యున్నతే
# కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

- ఎమ్మెల్యే యెన్నం - 160 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ



## తడిసిన ధాన్యాన్ని కూడా
# కొనుగోలు చేస్తాం

- రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు : మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి



మహబూబ్‌నగర్, మే 27 ( ప్రజా జ్యోతి బ్యూరో ) అకాల వర్షాలతో తడిసిన ధాన్యాన్ని కూడా ప్రభుత్వం తప్పకుండా కొనుగోలు చేస్తుందని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. రైతులు ఎటువంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, చివరి గింజ వరకు కొనుగోలుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. అకాల వర్షాల నేపథ్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఏర్పడిన పరిస్థితులపై మంత్రి అత్యవసర వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రివర్గ సహచరులు, రాష్ట్రవ్యాప్తంగా

## బూత్‌ల వారీగా బిఎల్ఓలను
# నియమించుకోవాలి

నారాయణపేట జిల్లా కలెక్టర్ సీ హెచ్ ప్రియాంక



**నారాయణపేట ప్రతినిధి మే 27 ప్రజా జ్యోతి**

రాజకీయ పార్టీల ప్రతినిధులు నియోజక వర్గాలలోని బూత్ ల వారీగా బి ఎల్ వో లను నియమించుకుని ఎస్. ఐ ఆర్. ప్రక్రియకు సహకరించాలని జిల్లా కలెక్టర్ సీ హెచ్ ప్రియాంక కోరారు. బుధవారం జిల్లా కలెక్టరేట్ లోని వీసీ హాల్ లో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల నాయకులతో ఎస్ ఐ ఆర్ పై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... బూత్ స్థాయి ఏజెంట్లు రాజకీయ పార్టీలకు అధికారిక ప్రతినిధులుగా వ్యవహరిస్తారని,అలాగే ఎస్. ఐ ఆర్ కార్యక్రమాల పారదర్శకత ను పర్యవేక్షిస్తారన్నారు. బూత్ స్థాయి ఏజెంట్లు ఇంటింటికి వెళ్లి ఓటర్లను లెక్కించే సమయంలో ఓటర్లతో సమన్వయం చేసుకుంటూ బూత్ స్థాయి అధికారులకు సహాయం చేస్తారని చెప్పారు. మరణించిన ఓటర్లను, వేరే చోటికి మారిన ఓటర్లను, నకిలీ నమోదులను, హాజరు కానీ అర్హులైన గుర్తించడంలో సహాయ పడతారని తెలిపారు.

## తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని
# ఘనంగా నిర్వహించాలి

-ప్రతి శాఖ సమన్వయంతో పనిచేయాలి -జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్



## హార్టికల్చర్ పాలిటెక్నిక్ కళాశాల భవనాలకు
# స్థల పరిశీలన



## ఆడబిడ్డల సంక్షేమం - రైతుల అభ్యున్నతే

# కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

మహబూబ్‌నగర్, మే 27 ( ప్రజా జ్యోతి బ్యూరో ) కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి దాదాపు రెండు సంవత్సరాలు పూర్తయ్యాయని, ఈ కాలంలో ప్రజా సంక్షేమానికి విశేష ప్రాధాన్యతనిస్తూ అనేక సంక్షేమ పథకాలను విజయవంతంగా అమలు చేస్తున్నామని ప్రభుత్వ విప్, మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. మహబూబ్‌నగర్ నగరంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పట్టణానికి చెందిన 160 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కులను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, తన నియోజకవర్గంలో ఇప్పటివరకు సుమారు 2,500 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కులు అందజేసినట్లు తెలిపారు. గతంలో ఎన్నడూ లేని స్థాయిలో లబ్ధిదారులకు ఈ పథకం చేరువైందని పేర్కొన్నారు.

రాబోయే రోజుల్లో మరింత మంది అర్హులైన వారికి ఈ పథకం అందేలా చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆడబిడ్డల సంక్షేమానికి పెద్దపీట వేస్తోందని, మహిళల విద్య, ఉపాధి, స్వయం సమృద్ధి కోసం పలు కార్యక్రమాలు చేపడుతున్నామని అన్నారు. స్కూల్స్, కాలేజీల్లో మెరుగైన వసతులు కల్పించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని చెప్పారు.

మహిళల కోసం ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించడం ద్వారా వారు విద్య, ఉపాధి, వ్యాపార రంగాల్లో మరింత ముందుకు సాగేందుకు అవకాశం లభిస్తోందని పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటివరకు సుమారు 4.5 లక్షల ఇళ్లు నిర్మించామని, వచ్చే ఏడాది జూన్ 2 నుంచి మరో 2 లక్షల ఇందిరమ్మ ఇళ్లు అందించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని వెల్లడించారు. రైతుల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని, సుమారు 25 లక్షల రైతు కుటుంబాలు అప్పుల భారం నుంచి విముక్తి పొందాయని తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని, ఇప్పుడు రైతులకు ప్రభుత్వం అండగా నిలుస్తోందన్నారు. ప్రతి వర్గం ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని, మహిళలు, రైతులు, విద్యార్థులు అభివృద్ధి చెందేలా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని అన్నారు. ఈ కార్యక్రమంలో మహబూబ్‌నగర్ నగర మేయర్ గుమ్మాల మమత శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ మారేపల్లి సురేందర్ రెడ్డి, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ బెక్కరి అనిత మధుసూదన్ రెడ్డి, కార్పొరేటర్లు భాను చందర్, కిషన్ నాయక్, అనుప ఆంజనేయులు, తాహేర్, ఫయాజ్, శేఖర్, యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి సంజీవరెడ్డి, నాయకులు రాములు యాదవ్, టంకర కృష్ణయ్య యాదవ్, రఘు, జాజిమొగ్గు నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలి

నాగర్ కర్నూల్ : మే 27(ప్రజా జ్యోతి)

తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను జిల్లాలో ఘనంగా,వైభవంగా నిర్వహించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ అధికారులను ఆదేశించారు. బుధవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని వీడియో కాన్ఫరెన్స్ సమావేశ భవనంలో అదనపు కలెక్టర్లు అమరేందర్,దేవ సహాయం,వివిధ శాఖల జిల్లా అధికారులతో కలిసి నిర్వహించిన సమీక్షలో రాష్ట్ర అవతరణ దినోత్సవ ఏర్పాట్లపై సమగ్రంగా చర్చించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను రాష్ట్ర సాధన కోసం పోరాడిన అమరుల త్యాగాలను స్మరించుకుంటూ,ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ,అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు చేరేలా ఘనంగా నిర్వహించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు.నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ మైదానంలో నిర్వహించనున్న ప్రధాన వేడుకల ఆయా శాఖలకు కేటాయించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించాలని

వేడుకల ప్రాంగణంలో తాగునీరు,పారిశుధ్యం, విద్యుత్,భద్రత,ట్రాఫిక్ నియంత్రణ,వైద్య వంటి అంశాలపై ముందస్తు చర్యలు తీసుకోవాలని

ఎలాంటి లోటుపాట్లు తలెత్తకుండా అధికారులు సమన్వయంతో ముందస్తు ప్రణాళికతో పనిచేయాలని,విద్యుత్ సరఫరాలో అంతరాయం కలగకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు సిద్ధంగా ఉంచాలని అలాగే వేదిక అలంకరణలు,జాతీయ పతాక ఆవిష్కరణ,సాంస్కృతిక కార్యక్రమాలు, పరేడ్ నిర్వహణ వంటి అంశాల్లో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని,ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు,అభివృద్ధి కార్యక్రమాలు, జిల్లాలో సాధించిన పురోగతిని ప్రతిబింబించేలా సమగ్ర ప్రగతి నివేదిక సిద్ధం చేయాలని,వివిధ శాఖలు తమ విభాగాలకు సంబంధించిన

సమాచారాన్ని అందజేయాలని ఆదేశించారు.



## తడిసిన ధాన్యాన్ని కూడా కొనుగోలు చేస్తాం

కలెక్టర్లు, పోలీస్ అధికారులు, రవాణా శాఖ మరియు పౌర సరఫరాల శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. మహబూబ్‌నగర్ జిల్లా కలెక్టర్ క్యాంప్ కార్యాలయం నుంచి జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా, జిల్లా ఎస్పీ దరావత్ జానకి, అదనపు కలెక్టర్ జె.ఎల్.బి. హరిప్రియతో పాటు వివిధ శాఖల జిల్లా అధికారులు వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, అకాల వర్షాలకు తడిసిన 9,214 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని ఇప్పటికే కొనుగోలు చేసి బాయిల్డ్ రైస్ మిల్లులకు తరలించినట్లు తెలిపారు. కొనుగోలు చేసిన తడిసిన ధాన్యాన్ని వేగంగా మిల్లులకు తరలించే ప్రక్రియ కొనసాగుతోందన్నారు. రైతులకు నష్టం కలిగించే ఎటువంటి చర్యలను ప్రభుత్వం ఉపేక్షించబోదని స్పష్టం చేశారు. రబీ సీజన్‌లో రికార్డు స్థాయిలో 75 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలుకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందని తెలిపారు. ఇప్పటివరకు కొనుగోలు కేంద్రాలకు 66.75 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం చేరగా, అందులో 57 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేసినట్లు వెల్లడించారు. రైతులకు ఇప్పటివరకు రూ.10,097 కోట్ల చెల్లింపులు జరిపినట్లు తెలిపారు. ఈ ప్రక్రియ ద్వారా సుమారు 8.15 లక్షల మంది రైతులకు లబ్ధి చేకూరిందన్నారు. కొనుగోలు చేసిన ధాన్యంలో 44.67 లక్షల మెట్రిక్ టన్నులు సాధారణ రకాల ధాన్యం కాగా, 12.33 లక్షల మెట్రిక్ టన్నులు సన్న ధాన్యమని మంత్రి వివరించారు. ధాన్యం తరలింపును వేగవంతం చేసేందుకు ఇసుక రవాణా లారీలను కొనుగోలు కేంద్రాలకు మళ్లించినట్లు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 8,575 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి రికార్డు స్థాయిలో కొనుగోళు కొనసాగిస్తున్నప్పటికీ, ప్రతిపక్షాలు రాజకీయ లబ్ధి కోసం అనవసర విమర్శలు చేస్తున్నాయని మంత్రి మండిపడ్డారు. రైతాంగానికి ఎక్కడా ఇబ్బందులు తలెత్తకుండా ప్రభుత్వం నిరంతరం సమీక్షలు నిర్వహిస్తూ అవసరమైన చర్యలు తీసుకుంటోందని తెలిపారు.

## బూత్‌ల వారీగా బిఎల్ఓలను నియమించుకోవాలి

ఎస్. ఐ ఆర్ విధానాలను అర్థం చేసుకోవడంలో సహాయ పడతారని, వారు నమోదు, తొలగింపు లేదా మార్పుల కోసం ఫారాలను సరిగ్గా ఎలా పూరించాలో పౌరులకు మార్గ నిర్దేశం చేస్తారన్నారు. అర్హత ఉన్న ఏ ఒక్క ఓటరు ను కూడా విస్మరించకుండా అన్ని జాగ్రత్త చర్యలు తీసుకుంటారని కలెక్టర్ స్పష్టం చేశారు. బూత్ స్థాయి ఏజెంట్లు బూత్ స్థాయి అధికారి, ఎన్నికల నమోదు అధికారులు, సహాయ ఎన్నికల నమోదు అధికారులతో సమన్వయంతో పని చేయాల్సి ఉంటుందని, అలాగే సవరణ సమావేశాలు, శిక్షణా కార్యక్రమాలకు తప్పక హాజరు కావాల్సి ఉంటుందని, ఓటర్ల జాబితాలలో పారదర్శకత, ఖచ్చితత్వాన్ని మెరుగు పరచడానికి ప్రత్యేక విస్తృత సవరణ కార్యక్రమాలలో బూత్ స్థాయి ఏజెంట్లు చురుగ్గా పాల్గొనాలని ఎన్నికల సంఘం ఆదేశాలు జారీ చేసిందని, ఇంకా బూత్ స్థాయి ఏజెంట్లను నియమించనీ రాజకీయ పార్టీలు ప్రతినిధులు వెంటనే నియమించుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ శ్రీను, ఆర్డీవో రమేష్, సీ సెక్షన్ అధికారిని జయసుధ, రాజకీయ పార్టీల నాయకులు సలీం, సాగర్, అబ్దుల్ ఖదీర్, వెంకట్రామ్ రెడ్డి, రఘువీర్, తదితరులు పాల్గొన్నారు.

## హార్టికల్చర్ పాలిటెక్నిక్ కళాశాల భవనాలకు స్థల పరిశీలన

కొల్లాపూర్ మే 27 ప్రజా జ్యోతి

కొల్లాపూర్‌లో హార్టికల్చర్ పాలిటెక్నిక్ కళాశాల భవనానికిస్థలాన్ని పరిశీలించిన మంత్రి జూపల్లి.కొల్లాపూర్ నియోజకవర్గ కేంద్రంలో హార్టికల్చర్ పాలిటెక్నిక్ కళాశాల భవన నిర్మాణాల పనులు త్వరలోనే ప్రారంభం కానున్నాట్లు పర్యాటక, సాంస్కృతిక, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. బుధవారం పట్టణ శివారులోని వరదెల పరిధిలో ఉన్న భూములను మంత్రి పరిశీలించారు. వరదెల శివారులో సర్వే నంబర్ 56లో ఉన్న సుమారు 104.19 ఎకరాల ప్రభుత్వ భూమిని మంత్రి క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. హార్టికల్చర్ పాలిటెక్నిక్ కళాశాల నిర్మాణానికి ఈ భూమి అనుకూలత మౌలిక వసతుల కల్పన రవాణా సౌకర్యాలు వంటి అంశాలపై అధికారులతో చర్చించారు. కళాశాల ఏర్పాటుకు అవసరమైన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సూచించారు.

అదే సమయంలో నిరుపేదలకు ఇళ్ల స్థలాల పంపిణీపైనా మంత్రి దృష్టి సారించారు. హార్టికల్చర్ పాలిటెక్నిక్‌కు అవసరమైన భూమిని కేటాయించిన అనంతరం మిగిలిన విస్తీర్ణంలో అర్హులైన పేదలకు ఇళ్ల స్థలాల పంపిణీకి ఉన్న అవకాశాలను చర్చించారు. ప్రభుత్వ భూమిని సద్వినియోగం చేస్తూ విద్యార్థులకు విద్యావకాశాలు, పేదలకు నివాస స్థలాలు కల్పించేలా సమగ్ర ప్రణాళిక రూపొందించాలని అధికారులను ఆదేశించారు.



# చదువుకునే విద్యార్థులతో చెలగాటమా

## వ్యాపార వ్యవస్థగా మారిన విద్యా విధానం

**నారాయణపేట ప్రతినిధి మే 27 ప్రజా జ్యోతి**

ఈరోజు అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఆధ్వర్యంలో నూతన విద్యా విధానం ప్రారంభమైతున్న వేళ ప్రభుత్వ మరియు ప్రైవేటు విద్యావ్యవస్థలో నెలకొన్న సమస్యల గురించి ప్రెస్ మీట్ నిర్వహించడం జరిగింది. ఈరోజు ప్రభుత్వ పాఠశాలలో మరియు ప్రైవేట్ పాఠశాలలో అనేక సమస్యలతో విద్యార్థులు పాఠశాలకు వెళ్లి చదువుకోలేక చెప్పుకోలేక అనేక ఇబ్బందులకు గురవుతున్న ప్రభుత్వ పాఠశాలలో అన్ని వసతులతో సౌకర్యాలతో శానిటైజంగాని ఉపాధ్యాయుల కొరత గాని సమయానికి పుస్తకాలు అందించడం బట్టలు అందించడం చేసి మంచి విద్యను అందించేటట్లు ఈ యొక్క ప్రభుత్వం పెద్దపీట వేయాలని ఎందుకంటే ఈ యొక్క తెలంగాణ సీఎం వద్దని విద్యాశాఖ మంత్రి కూడా ఉంది కాబట్టి విద్యార్థులకు ఏ సమస్య రాకుండా చూసుకుంటాడని కోరుకుంటున్నాం అదేవిధంగా ప్రైవేట్ పాఠశాలలో ఈరోజు విచ్చలవిడిగా ఫీజులు వసూలు చేస్తూ పేద మధ్యతరగతి తల్లిదండ్రులకు భారంగా మారుతుంది కావున ప్రభుత్వం వెంటనే స్పందించి ఫీజు నియంత్రణ చట్టాన్ని అమల్లోకి తీసుకురావాలని అదేవిధంగా ప్రైవేట్ పాఠశాలలో ఇష్టానుసారంగా నోట్ బుక్కులు బట్టలు ఇలా అనేక పేర్లతోన



విద్యార్థులు డబ్బులను ఇష్టానుసారంగా తీసుకుంటున్నారు కాబట్టి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వీటి అన్నిటిపై దృష్టి సారించాలని డిమాండ్ చేస్తున్న లేనియెడల ఎక్కడ అన్యాయం జరిగిన అక్కడ అఖిల భారత విద్యార్థి పరిషత్ ఆ యొక్క సమస్య పరిష్కారానికి ఎంత పెద్ద ఉద్యమమైన చేయడానికి సిద్ధంగా ఉన్నామని కోరుకుంటున్నాను ఈ యొక్క ప్రెస్మీట్లో జిల్లా కన్వీనర్ నరేష్ నగర కార్యదర్శి సతీష్ కళాశాల అధ్యక్షులు తరుణ్, అభి ఇతర కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

# ధాన్యం బస్తాలను వెంటనే మిల్లలకు తరలించాలి



**నారాయణపేట ప్రతినిధి మే 27 (ప్రజా జ్యోతి)**

జిల్లాలోని కొనుగోలు కేంద్రాలలో ఉన్న ధ్యానం బస్తాలను వెంటనే లారీల్లో లోడ్ చేయించి మిల్లులకు తరలించాలని జిల్లా కలెక్టర్ సీ హెచ్ ప్రియాంక ఆదేశించారు, బుధవారం కలెక్టర్ మద్దూరు మండలం దమగ్నాపూర్ గ్రామంలో గల వరి కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేశారు
బుధవారం తెల్లవారుజామున కురిసిన వర్షానికి కేంద్రంలోని ధ్యానం తడిసి పోయిందా అని ఆమె అక్కడి నిర్వహకులను అడిగి తెలుసుకున్నారు
బస్తాలలోని ధాన్యాన్ని స్వయంగా కలెక్టర్ పరిశీలించారు కొన్ని బస్తాల చివరి భాగం తడిసి పోవడం గమనించిన ఆమె తడిసిన బస్తాలలోని ధాన్యాన్ని మళ్ళీ వేరే బస్తాలలోకి మార్చి లారీల్లో లోడ్ చేయించాలని సివిల్ సప్లై జిల్లా మేనేజర్ సైదులు ను సూచించారు. అక్కడి నుంచే కాంట్రాక్టర్ కు ఫోన్ లో మాట్లాడి మద్దూరు మండలం లో ఉన్న ఒక్కో కొనుగోలు కేంద్రాలనికి మూడు లారీలను తెప్పించి గురువారం సాయంత్రం వరకు కేంద్రంలో ఉన్న ధాన్యం బస్తాలను మిల్లలకు తరలించాలని తెలిపారు

# 104 ఆరోగ్య సిబ్బందికి వేతనాలు చెల్లించాలి

## -వైధ్యాధికారి డాక్టర్.అజీమ్ కు వినతిపత్రం అందజేత

**నాగర్ కర్నూల్ :మే 27 (ప్రజా జ్యోతి)**

ఆరోగ్య శాఖలో 104 నిర్దిష్ట దిన ఆరోగ్య వైద్య సేవలు పథకం కింద పనిచేస్తున్న ఫార్మసిస్టులు ల్యాబ్ టెక్నీషియన్లకు గత 12 నెలల నుండి రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వం ఆరోగ్య సిబ్బందికి వేతనాలు చెల్లించడం లేదని,త్వరగా వేతనాలు చెల్లించాలని ప్రభుత్వ సాధారణ ఆసుపత్రి మెడికల్ అధికారి డాక్టర్.అజీమ్ కు ఆరోగ్య సిబ్బంది బుధవారం వినతిపత్రం అందజేశారు.పెరుగుతున్న ధరలకు అనుకూలంగా గత 12 నెలలగా కాలం నుండి వేతనాలు లేక 104 సిబ్బంది కుటుంబ పోషణ, తీవ్రమైన ఆర్థిక భారం పడుతుందని,ప్రభుత్వం స్పందించి 104 ఆరోగ్య సిబ్బంది వేతనాలు ఇచ్చి కుటుంబాలను ఆదుకోవాలని వినతిపత్రంలో కోరారు.18 సంవత్సరాలుగా రాష్ట్ర ప్రభుత్వం సూచించిన విధులను సక్రమంగా నిర్వహిస్తూ ఉన్నామని,కరోనా సమయంలో 104 సిబ్బంది యొక్క సేవలను విశిష్టంగా



వినియోగించామనికరోనా సమయంలో ప్రాణాపాస్థితిలో ఉన్న రోగులకు మరియు ప్రస్తుతం రోగులకు విశేష సేవలు అందించి రాష్ట్ర ప్రభుత్వం సూచించిన నిర్దిష్ట సేవలను కొనసాగిస్తున్నా సకాలంలో వేతనాలు చెల్లించకపోవడం తీవ్రమైన ఆవేదనకు గురి చేస్తుందని ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి వెంటనే వేతనాలు చెల్లించి తమ కుటుంబాలను ఆదుకోవాలని,4 నెలలుగా ప్రభుత్వ సాధారణ ఆసుపత్రిలో రోగులకు సేవలు అందిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో 104 ఫార్మసిస్ట్, ల్యాబ్ టెక్నీషియన్ల సంఘం జిల్లా అధ్యక్షులు కే.రమేష్, ప్రధాన కార్యదర్శి చంద్రమౌళి,సభ్యులు వై.వినోద్ కుమార్,యాదగిరి,గోవర్ధన్,రాజశేఖర్,శ్రీనివాసులు,మహేందర్ నాథ్,సురేష్,సువర్ణ తదితరులు పాల్గొన్నారు.

# ప్రయాణికుల ప్రాణాలకు ముప్పుగా ఇటిక్యాల -- శాంతినగర్ రహదారి

**-అటు రహదారిపై కన్నెత్తి చూడని అధికారులు**

**-అధికారులు ప్రయాణికులకు ఇబ్బందులు కలుగకుండా చూడాలని కోరుతున ప్రయాణికులు**



**అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) మే 27:**

జోగులాంబ గద్వాల జిల్లా ఇటిక్యాల మండలం కేంద్రం నుండి శాంతినగర్ వరకు వెళ్లే రహదారి పూర్తిగా అధ్వానంగా మారడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రోడ్డంతాగుంతలమయంగా మారి ప్రతిరోజూవాహనదారులు,విద్యార్థులు ఉద్యోగులు ప్రాణాలను పణంగా పెట్టుకుని ప్రయాణిస్తున్నారు.ఈ రహదారిపై ప్రజాప్రతినిధులు ప్రయాణించకపోయినా, సామాన్య ప్రజలు మాత్రం నిత్యం నరకయాతన అనుభవిస్తున్నారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వర్షాలు పడితే రోడ్డుపై నీరు నిలిచి ప్రమాదాలకు కారణమవుతోందని తెలిపారు.ప్రస్తుతం ఉన్న అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు,మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్ ఈ సమస్యపై స్పందించి వెంటనే రహదారి మరమ్మతులు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.ప్రజలకు సురక్షిత ప్రయాణ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేస్తున్నారు.



# పార్టీలకు అతీతంగా ప్రజా సేవే లక్ష్యం

## -ఎమ్మెల్యే డాక్టర్.రాజేష్ రెడ్డి

నాగర్ కర్నూల్ : మే 27(ప్రజాజ్యోతి)

పార్టీలకు అతీతంగా ప్రజా సేవే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని ఎమ్మెల్యే డాక్టర్.రాజేష్ రెడ్డి అన్నారు.నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని సాయి గార్డెన్లో నిర్వహించిన రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న "ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక లో భాగంగా బుధవారం మహిళా వారోత్సవాలను నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మహిళా స్వయం సహాయక సంఘాలకు ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుళ్ల రాజేష్ రెడ్డి మహిళలకు చీరలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ మహిళల ఆర్థిక అభివృద్ధి,సాధికారతే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రధాన లక్ష్యమని మహిళలు స్వయం ఉపాధి ద్వారా కుటుంబ ఆర్థిక స్థితిని బలోపేతం చేయడంలో కీలకపాత్ర పోషిస్తున్నారని ప్రభుత్వం మహిళా సంఘాల అభివృద్ధికి అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని,ప్రతిమహిళ ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలనిఆకాంక్షించారు.మహిళా శక్తి భవన ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని జూన్ 3న,నాగర్కర్నూల్లో రాష్ట్ర మహిళా శిశు సంక్షేమశాఖ మంత్రి సీతక్క చేతుల మీదుగా నిర్వహించనున్నామని పార్టీలకతీతంగా ప్రజా సేవ చేయడమే లక్ష్యమని,ప్రజల సంక్షేమం కోసం ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రమణ రావు,మునిసిపల్ చైర్మన్ తీగల సునేంద్ర,వైస్ చైర్మన్ బాదం రమేష్,పట్టణ



అధ్యక్షుడు జక్కా రాజు,కౌన్సిలర్లు,మహిళా సంఘాల సభ్యులు,ప్రజాప్రతినిధులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు,అధికారులు పాల్గొన్నారు.



# అంగన్వాడీ టీచర్లకు మొబైల్ ఫోన్లు అందజేత





**నారాయణపేట ప్రతినిధి మే 27 (ప్రజా జ్యోతి)**


ఈరోజు కోయిలకొండ మండల కేంద్రంలో గల ఎంపీడీఓ ఆఫీసులో టీపీసీసీకార్యదర్శి అభి జయ్ రెడ్డి గారి చేతుల మీదుగా అంగన్వాడీ టీచర్లకు ఫోన్లు అందజేశారు..అనంతరం మాట్లాడుతూతెలంగాణలో మహిళల సాధికారతను బలోపేతం చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం పలు కీలక సంక్షేమ పథకాలను అమలు చేస్తోంది. మహిళలు ఆర్థికంగా స్వావలంబన సాధించడమే కాకుండా, సామాజికంగా కూడా బలపడేలా ఈ పథకాలను రూపొందించారు. గ్రామీణ ప్రాంతాల నుంచి పట్టణాల వరకు మహిళల జీవితాల్లో మార్పు తీసుకురావడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు....సీఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలో ఈ రాష్ట్రంలో మహిళలు అని రంగాల్లో ముందు ఉండాలని, మహిళలను కోటీశ్వరులను చేయాలని ఆలోచనతో పెట్రోల్ బంక్, ఆర్టీసీ బస్సు యజమానులను చేశారని అన్నారు. ఇందిరమ్మ ఇల్లు యజమానురాలుగా వారి ఖాతాలో ప్రభుత్వం 5 లక్షల రూపాయలు జమచేసి మహిళలకు ప్రాధాన్యం ఇచ్చిందన్నారు. ప్రజా ప్రభుత్వం ఏ సంక్షేమ పథకం ప్రారంభించినా మహిళా సోదరీమణుల పేరుతో ఉండాలని గొప్ప సాహసోపేతమైన నిర్ణయం తీసుకున్నందుకు సీఎం రేవంత్ రెడ్డి గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు..ఈ కార్యక్రమంలో సర్పంచ్ సుజాత ఆనంద్, ఎమ్మార్వో రాజా గణేశ్,ఎంపీడీఓ దనుంజయ గౌడ్, అంగన్వాడీ సీపీవో,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జీన్గరి రవీందర్,బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు విద్యా సాగర్ గౌడ్,సత్యపాల్ రెడ్డి,రవి నాయక్,పిట్ల శేఖర్,పవన్ కుమార్ గౌడ్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు విక్రమ్ గౌడ్, సర్పంచులు సంపత్ కుమార్,రవి,మధుసూదన్ రెడ్డి,భీమయ్య,సందీప్ నాయక్,రామకృష్ణ, శ్రీనివాస్ రెడ్డి, అంగన్వాడీ టీచర్లు,సూపర్ వైజర్లు,కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

# అకాల వర్షం.. తడిసి ముద్దదైన వరి ధాన్యం

**-బీజేపీ ఆధ్వర్యంలో వెలగొండ ఐకెపి కేంద్రం వద్ద రైతుల ఆందోళన**

**-రైతులకు అండగా ఎల్లేని సుధాకర్ రావు**

**-చిన్నంబావి మండల తహాశీల్దార్‌ను నిర్బంధించిన రైతులు**





**చిన్నంబావి మే 27 (ప్రజాజ్యోతి)**

చిన్నంబావి మండలంలోని వెలగొండ గ్రామంలో ఐకెపి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రంలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు తీవ్ర ఆందోళనకు దారితీశాయి. అర్ధరాత్రి కురిసిన భారీ వర్షాలకు కల్లాల్లో ఆరబెట్టిన వరి ధాన్యం తడిసి ముద్దవడంతో రైతులు తీవ్ర నష్టాన్ని చవిచూశారు. ఈ నేపథ్యంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో రైతులు బుధవారం ఆందోళన కార్యక్రమం నిర్వహించారు.రాత్రి ఒక్కసారిగా మారిన వాతావరణ పరిస్థితులతో భారీ ఈదురుగాలులు, ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం కురిసింది. రైతులు వడ్లపై కవర్లు (పర దాలు) కప్పినప్పటికీ కల్లాల్లో ధాన్యం పూర్తిగా తడిసిపోయింది. కొంత ధాన్యం మొలకలు కూడా ఎత్తిందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.ధాన్యం కొనుగోలులో తీవ్ర జాప్యం, లారీల కొరత, తూకం వేసిన బస్తాలను మిల్లులకు తరలించకపోవడం వల్లే ఈ పరిస్థితి ఏర్పడిందని రైతులు మండిపడ్డారు. రాత్రి కురిసిన వర్షాలకు కొనుగోలు కేంద్రంలో నిల్వ ఉంచిన వేలాది ధాన్యపు బస్తాలు తడిసిపోవడంతో ఆగ్రహించిన రైతులు చిన్నంబావి తహాశీల్దార్ శ్రీనివాసులను ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు నిర్బంధించి తమ నిరసన తెలిపారు.రైతుల వివరాల ప్రకారం, పంట కోసి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రానికి తీసుకొచ్చి రెండు నెలలు గడుస్తున్నా ఇప్పటివరకు కేవలం 10 శాతం ధాన్యాన్ని మాత్రమే తరలించారని తెలిపారు. ప్రస్తుతం కేంద్రంలో సుమారు 10 లారీల మేర ధాన్యం నిల్వ ఉండగా, ఇప్పటికే తూకం వేసిన 6 వేల బస్తాలు అక్కడే పేరుకుపోయాయని వాపోయారు. లారీలు రాకపోవడంతో ధాన్యం రైస్ మిల్లులకు చేరక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని రైతులు తెలిపారు.అదేవిధంగా, తూకం వేసిన తర్వాత కూడా మిల్లర్లు “తరుగు” పేరుతో ఒక్కో బస్తాకు అదనంగా ఐదు కిలోల ధాన్యం ఇవ్వాలని ఒత్తిడి తెస్తున్నారని ఆరోపించారు.ఈ సమస్యలపై బీజేపీ చిన్నంబావి మండల అధ్యక్షుడు బొగ్గు కుర్మయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన ఆందోళన కార్యక్రమంలో బీజేపీ నాగర్‌కర్నూల్ జిల్లా మాజీ అధ్యక్షుడు ఎల్లేని సుధాకర్ రావు ముఖ్య అతిథిగా పాల్గొని రైతులకు మద్దతుగా నిలిచారు.ఈ సందర్భంగా ఎల్లేని సుధాకర్ రావు మాట్లాడుతూ, “రైతుల గోస తీర్చడానికి దేవుడు దిగి రావాలా?” అంటూ ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని తీవ్రంగా విమర్శించారు. రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పంటలను కొనుగోలు చేయడంలో అధికారులు ఎందుకు నిర్లక్ష్యం వహిస్తున్నారని ప్రశ్నించారు. ఈ ఏడాది వరి, మొక్కజొన్న పంటలు సమృద్ధిగా పండినా కొనుగోలు కేంద్రాలు సకాలంలో ఏర్పాటు చేయకపోవడం, తూకాల్లో జాప్యం చేయడం వల్ల రైతులు భారీ నష్టాలు చవిచూస్తున్నారని అన్నారు.అకాల వర్షాలతో ధాన్యం తడిసిపోతున్నా అధికారులు స్పందించకపోవడం బాధాకరమన్నారు. రైతుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని జిల్లా అధికారులతో ఫోన్‌లో మాట్లాడి, ధాన్యాన్ని మిల్లులకు తరలించేందుకు తక్షణమే లారీలు పంపించాలని డిమాండ్ చేశారు.“లారీలు ఐకెపి కేంద్రానికి వచ్చే వరకు ఇక్కడి నుంచి వెళ్లేది లేదు. తడిసిన 8 వేల బస్తాలను వెంటనే మిల్లులకు తరలించాలి. ఈరోజే లారీలు పంపకపోతే రేపు రైతులతో కలిసి రోడ్డుపై ధర్నా చేపడతాం” అని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు బొగ్గు కురుమయ్య, రాష్ట్ర నాయకులు కురువ చిన్న మల్లయ్య, జిల్లా జనరల్ సెక్రటరీ జగ్గారి శ్రీధర్ రెడ్డి, రాష్ట్ర సీనియర్ నాయకులు ధారాసింగ్, సంపత్ కుమార్, సాయి ప్రణీత్ గౌడ్, డీఎన్ రాము కురుమయ్యతో పాటు వెలగొండ గ్రామానికి చెందిన సుమారు 300 మంది రైతులు పాల్గొన్నారు.



# సిపిఎం పార్టీ లో చేరిన సామాజిక కార్యకర్త సోఫీ మజార్ హుస్సేన్



**నారాయణపేట ప్రతినిధి మే 27 (ప్రజా జ్యోతి)**

నారాయణపేట పట్టణానికి చెందిన సామాజిక కార్యకర్త సోఫీ మజార్ హుస్సేన్ సిపిఎం పార్టీ రాష్ట్ర నాయకులు భూపాల్ సమక్షంలో ఆ పార్టీలో చేరారు. ఇటీవల సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో రోడ్ల సమస్యలపై జరిగిన ధర్నా సందర్భంగా ఆయన ఆ పార్టీలో చేరడం జరిగింది. ప్రజా సమస్యలపై నిరంతరంగా పోరాడుతున్న సిపిఎం పార్టీ పట్ల ఆకర్షితులయ్యానని , బడుగు , బలహీన వర్గాల కోసం, మైనార్టీల కోసం,దేశం కోసం సిపిఎం పార్టీ చేస్తున్న పోరాటం స్ఫూర్తిదాయకమని సోఫీ మజార్ హుస్సేన్ తెలిపారు. భారత రాజ్యంగాన్ని, లౌకికత్వాన్ని కాపాడాలన్నారు.దేశ రాజకీయాలలో సీపీఎం పార్టీ ఘనమైన పాత్ర నిర్వహిస్తోందన్నారు.నారాయణపేట పట్టణ ప్రజా సమస్యల పరిష్కారం కోసం పని చేస్తానని తెలిపారు

# మద్దూరు మండల సర్పంచుల సంఘం కమిటీ ఏకగ్రీవ ఎన్నిక



**మద్దూర్ మండల ప్రతినిధి ప్రజాజ్యోతి మే27:**

నారాయణపేట జిల్లా మద్దూరు మండలంలోని వివిధ గ్రామాల సర్పంచులు మద్దూరు మండల పరిషత్ కార్యాలయంలో సమావేశమై మండల సర్పంచుల సంఘం కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా లకాయపల్లి గ్రామ సర్పంచ్ యాదగిరి, ఉపాధ్యక్షుడిగా హన్మే నాయక్ తండ సర్పంచ్ రాజు నాయక్, ప్రధాన కార్యదర్శిగా ఖాజీపూర్ గ్రామ సర్పంచ్ ఎం.సాయప్ప, కార్యదర్శిగా చింతల్ దిన్నె గ్రామ సర్పంచ్ మహిపాల్, కోశాధికారిగా చెన్వార్ గ్రామ సర్పంచ్ తిరుపతి రెడ్డిని ఎన్నుకున్నారు.నూతన కమిటీ సభ్యులు మాట్లాడుతూ మండలంలోని సర్పంచుల సమస్యల పరిష్కారానికి సంఘం తరపున ముందుండి పోరాడతామని తెలిపారు. సర్పంచుల హక్కుల పరిరక్షణతో పాటు గ్రామాభివృద్ధికి కృషి చేస్తామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ నర్సిములు,వివిధ గ్రామాల సర్పంచులు,తదితరులు పాల్గొన్నారు.

# ముస్లిం సోదరులకు బక్రీద్ శుభాకాంక్షలు :ఎస్పీ




**వనపర్తి, మే 27 (ప్రజాజ్యోతి):**

త్యాగం, సహనం, సోదరభావానికి ప్రతీకైన బక్రీద్ పండుగను ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని వనపర్తి జిల్లా ప్రజలకు, ముఖ్యంగా ముస్లిం సోదర సోదరీమణులకు జిల్లా ఎస్పీ సునిత రెడ్డి, ఐపీఎస్., శు భాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బక్రీద్ పండుగ ప్రేమ, దయ, త్యాగం వంటి గొప్ప మానవీయ విలువలను చాటిచెప్పే పవిత్ర పర్వదినమని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ కుటుంబ సభ్యులు, బంధుమిత్రులతో కలిసి సుఖసంతోషాలతో పండుగను జరుపుకోవాలని ఆకాంక్షించారు. జిల్లాలో బక్రీద్ వేడుకలను శాంతియుత వాతావరణంలో, పరస్పర గౌరవభావంతో నిర్వహించుకోవాలని సూచించారు. సామాజిక ఐక్యతను మరింత బలోపేతం చేసే ఈ పర్వదినాన్ని పరస్పర సహకారంతో విజయవంతం చేయాలని కోరారు. పండుగ సందర్భంగా ప్రజల భద్రత కోసం జిల్లా పోలీసు శాఖ ప్రత్యేక భద్రతా ఏర్పాట్లు చేపట్టినట్లు తెలిపారు. ఎటువంటి అనుమానాస్పద ఘటనలు గమనించిన వెంటనే సమీప పోలీసు అధికారులకు సమాచారం అందించాలని ఎస్పీ సూచించారు.

# కార్మికుల కోసం పనిచేసిన ఉన్నత వ్యక్తి వెంకటయ్య.... సాంబశివుడు

**నారాయణపేట ప్రతినిధి మే 27 ప్రజా జ్యోతి**

భారత కార్మిక వర్గం కోసం నిత్యం పనిచేసిన వ్యక్తి వారి హక్కుల కోసం కొట్లాడిన వ్యక్తి అటువంటి వ్యక్తి కామ్రేడ్ వెంకటయ్యను ప్రతిరోజు స్మరించుకొని ఆయన ఆశయాల కోసం పనిచేయాలని భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ సాంబశివుడు అన్నారు.

బుధవారం కొల్లంపల్లి గ్రామంలో కామ్రేడ్ వెంకటయ్య నాలుగో వర్ధంతి సభలో ఆయన ప్రసంగిస్తూ వెంకటయ్య ఈ ప్రాంతంలో అనేక పోరాటాలు నిర్వహించాడు ముఖ్యంగా గ్రామాల్లో రెండు గ్లాసుల పద్ధతికి వ్యతిరేకంగా, గుంపు మేస్త్రీల ఆర్థిక దోపిడీకి వ్యతిరేకంగా అనేక పోరాటాలు నిర్వహించాడు భవన నిర్మాణ కార్మికులకు అనేక సంక్షేమ పథకాలు అమలు చేయడం కోసం ప్రభుత్వాలకు వ్యతిరేకంగా కార్మికులను కూడగట్టాడు. కార్మికుల తరఫున వారి హక్కుల కోసం ధైర్య సాహసాలతో కొట్లాడాడు. ఈ ప్రాంతంలో కౌలు రైతులకు మద్దతుగా భూస్వాములకు వ్యతిరేకంగా నిలిచాడు గ్రామంలో యువకులను విద్యార్థులను కూడగట్టి వారిని చైతన్యపరిచాడు అటువంటి మంచి వ్యక్తి కార్మిక నాయకుడు వెంకటయ్యను స్ఫూర్తిగా తీసుకొని ఆయన ఆశయాల కోసం ప్రతి ఒక్కరు కొట్లాడని నిత్యం స్మరించుకోవాలని అన్నారు.

ఈ కార్యక్రమం లో టి యు సి ఐ జిల్లా ఉపాధ్యక్షులు నర్సింహా అధ్యక్షత వహించగా ఈ ఉద్దేశించి సిపిఐ ఎంఎల్ పార్టీ డివిజన్ కాశీనాథ్ జిల్లా నాయకులు బి యాదగిరి, జయ, టి యు సి ఐ జిల్లా కార్యదర్శి బోయిన్పల్లి



రాము, పి డి ఎస్ యు రాష్ట్ర సహాయ కార్యదర్శి సాయి, పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో,పార్టీ డివిజన్ నాయకులు హాజీ, రఫీ చెన్నప్ప, వెంకటేష్, పి డి ఎస్ యు జిల్లా అధ్యక్షులు, బి ఓ సి నాయకులు బాలు, డి నరసింహ, గణేష్, వెంకటయ్య సహచరి సుజాత, కూతురు దీక్షిత, దినేష్, కార్మికులు, భాస్కర్ రెడ్డి, క్రాంతి, భవన నిర్మాణ కార్మికులు పాల్గొన్నారు.

# శ్రీ సవారమ్మ,మారెమ్మ అవ్వ దేవర మహోత్సవాల్లో పాల్గొన్న బాసు హనుమంతు నాయుడు

**ధరూర్ మే 27(ప్రజా జ్యోతి):**

గద్వాల నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జి బాసు హనుమంతు నాయుడు వివిధ గ్రామాల్లో నిర్వహించిన శ్రీ సవారమ్మ అవ్వ, మారెమ్మ అవ్వ దేవర మహోత్సవాల్లో పాల్గొన్నారు.ధరూర్ మండలంలోని మన్నాపురం,పార్చర్ల, అల్లపాడు గ్రామాలతో పాటు కేటీదొడ్డి మండలం కొండాపురం గ్రామంలో నిర్వహించిన దేవర మహోత్సవాలకు హాజరై అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం తీర్థ ప్రసాదాలు స్వీకరించి అమ్మవారి ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా వివిధ గ్రామాల నాయకులు బాసు హనుమంతు నాయుడును శాలువాలతో ఘనంగా సత్కరించారు.కొండాపురం గ్రామంలో పార్టీ నాయకులు, గ్రామస్తులు డోలు మేళాలతో ఆయనకు ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా బాసు హనుమంతు నాయుడు మాట్లాడుతూ,గ్రామాల ప్రజలందరికీ శ్రీ సవారమ్మ,మారెమ్మ అవ్వ దేవర మహోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.గ్రామ దేవతలను పూజించడం ద్వారా గ్రామాలకు శాంతి,సౌభాగ్యాలు కలుగుతాయని,చెడు ప్రభావాలు దరిచేరవని అన్నారు. దేవర సందర్భంగా ప్రతి ఇంటిలో పండుగ వాతావరణం నెలకొనడం ఆనందంగా ఉందన్నారు.గ్రామ దేవతల ఆశీస్సులతో గ్రామ



ప్రజలతో పాటు నియోజకవర్గ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో,సుఖసంతోషాలతో,అష్టైశ్వర్యాలతో నిండిన జీవితాన్ని గడపాలని అమ్మవారిని ప్రార్థించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో జి.రాఘవేంద్ర రెడ్డి,బీచుపల్లి వెంకటేష్ నాయుడు,తిమ్మప్ప గౌడ్,జాంపల్లి భరత్ సింహారెడ్డి,కావాలి గోపి,లక్ష్మారెడ్డి,నక్క రవి,శాంతన్న, పరశు రాముడు,ఆంజనేయులు, గాజుల కృష్ణారెడ్డి,సుభాష్ రంగారెడ్డి,గోనెల స్వామి పాల్గొన్నారు.

# నిశ్శబ్ద యోధుడు 'లైకా'కు ఎస్పీ పరామర్శ

## – క్లిష్ట కేసుల ఛేదనలో కీలక పాత్ర పోషించిన ట్రాకర్ డాగ్ 'లైకా'

## – పోలీసు శాఖలో జంతువుల సంక్షేమానికీ సమాన ప్రాధాన్యం : ఎస్పీ సునిత రెడ్డి

వనపర్తి, మే 27 (ప్రజాజ్యోతి):

వనపర్తి జిల్లా పోలీసు శాఖ డాగ్ స్క్వాడ్ విభాగానికి చెందిన ట్రాకర్ డాగ్ "లైకా" అనారోగ్యానికి గురికావడంతో హైదరాబాద్ మోయినాబాద్‌లోని పోలీసు వెటర్నరీ ఆసుపత్రిలో ఐదు రోజులపాటు ప్రత్యేక చికిత్స అందించినట్లు జిల్లా ఎస్పీ సునిత రెడ్డి, ఐపీఎస్ తెలిపారు. చికిత్స అనంతరం బుధవారం జిల్లా పోలీసు కార్యాలయంలో లైకా ఆరోగ్య పరిస్థితిని ఎస్పీ స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా డాగ్ హ్యాండ్లర్‌కు లైకాను మరింత జాగ్రత్తగా చూసుకోవాలని, సమయానికి ఆహారం, మందులు అందించాలని సూచించారు. పోలీసు శాఖలో సేవలందిస్తున్న జంతువులు కూడా శాఖకు అమూల్యమైన భాగస్వాములేనని పేర్కొన్నారు. గత పదేళ్లుగా వనపర్తి జిల్లా పోలీసు శాఖలో సేవలందిస్తున్న ట్రాకర్ "లైకా" ఎన్నో మర్డర్, దొంగతనం తదితర క్లిష్ట కేసుల విచారణలో కీలక పాత్ర పోషించిందని ఎస్పీ తెలిపారు. తన అద్భుతమైన ఘ్రాణశక్తితో నేరస్థులను గుర్తించడం, ఆధారాలను కనుగొనడం ద్వారా కేసుల ఛేదనలో పోలీసులకు విశేష సహకారం అందించిందన్నారు. పోలీసు శాఖలో డాగ్ స్క్వాడ్ విభాగం



నిశ్శబ్ద యోధుల్లా పనిచేస్తూ కేసుల పరిష్కారంలో కీలకంగా వ్యవహరిస్తోందని పేర్కొన్నారు. పోలీసు సిబ్బందిలాగే సేవలందిస్తున్న జంతువుల ఆరోగ్యం, సంక్షేమంపై కూడా శాఖ ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటుందని తెలిపారు. లైకా త్వరగా పూర్తిస్థాయిలో కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ రాజేష్ మీనా, డీసీఆర్‌బీ డీఎస్పీ బాలాజీ నాయక్, రిజర్వ్ ఇన్‌స్పెక్టర్లు అప్పలనాయుడు, శ్రీనివాస్ పాల్గొన్నారు.

# 50 శాతం రాయితీతో జీలుగు విత్తనాల పంపిణీ

వడ్డేపల్లి మే 27(ప్రజా జ్యోతి):వడ్డేపల్లి మండలంలోని రైతులకు 50 శాతం రాయితీపై జీలుగు విత్తనాలు అందజేస్తున్నట్లు మండల వ్యవసాయ అధికారి ఏ.రాధా తెలిపారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.30 కిలోల జీలుగు విత్తనాల బస్తా పూర్తి ధర రూ.4,905 కాగా,ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీ అనంతరం రైతులు రూ.2,452.50 మాత్రమే చెల్లించాల్సి ఉంటుందని తెలిపారు.విత్తనాలు అవసరమైన రైతులు శుక్రవారం (29-05-2027) పట్టాదారు పాస్‌బుక్ జిరాక్స్,ఆధార్ కార్డు జిరాక్స్ ప్రతులతో సంబంధిత ఏఈఓలను సంప్రదించి అగ్రోస్ ద్వారా పొందాలని సూచించారు.ఒక 30 కిలోల బస్తా సుమారు మూడు ఎకరాల సాగుకు సరిపోతుందని వ్యవసాయ అధికారి తెలిపారు.



# గ్రామపంచాయతీని సందర్శించిన అదనపుకలెక్టర్



**మల్దకల్ మే 27(ప్రజా జ్యోతి):**

మల్దకల్ మేజర్ గ్రామ పంచాయతీ కార్యాలయాన్ని బుధవారం జిల్లా అదనపు కలెక్టర్ నర్సింగరావు సందర్శించారు.పింఛన్ దారులతో గ్రామ సర్పంచ్ చిట్టెమ్మ,అదనపు కలెక్టర్ నర్సింగరావు కలిసి మాట్లాడారు.ఈ సందర్భంగా ప్రభుత్వం అందిస్తున్న చేయూత పింఛన్ల లబ్ధిదారులను ఫోటోలను ఆయన దింపారు. వృద్ధాప్య,వితంతువు,వికలాంగుల పెన్షన్లు,ఒంటరి మహిళ పెన్షన్,చేనేత,బీడీ కార్మికులు,కల్లుగీత కార్మికులు ఆసరా పింఛన్లు వస్తున్న వారందరినీ గ్రామ పంచాయతీకి వెరిఫికేషన్ కొరకు పెన్షన్ అతంటిఫికేషన్ అనగా ఆధార్ కార్డు ఫోటో దింపడం జరిగింది. మల్దకల్ గ్రామ పంచాయతీకి కార్యాలయంలో వచ్చి ఆధార్ కార్డు ఫోటోను దిగిపోవాలని కోరారు.

# ఉచిత కుటుంబ సలహా కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే డాక్టర్.రాజేష్ రెడ్డి



**నాగర్ కర్నూల్ : మే 27(ప్రజాజ్యోతి)**

ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉందని నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుళ్ల రాజేష్ రెడ్డి అన్నారు.తిమ్మాజిపేట మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ఉచిత కుటుంబ సలహా కేంద్రాన్ని ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కుటుంబాల్లో చిన్న చిన్న అపార్థాలు పెద్ద సమస్యలుగా మారకుండా ముందుగానే పరిష్కారం చూపించే వేదికగా ఈ సలహా కేంద్రం పనిచేస్తుందని కుటుంబ విలువలు, పరస్పర గౌరవం,సామరస్యంతో సమాజంమరింత బలపడుతుందని,ప్రజలకు ఉచితంగా సలహాలు,మార్గదర్శకత్వం అందించేందుకు ప్రారంభించిన ఈ కేంద్రం ద్వారా మహిళలకు, యువతకు,కుటుంబాలకు మేలు జరుగుతుందని సమాజంలో శాంతి,సౌభ్రాతృత్వ వాతావరణం నెలకొల్పడంలో ఇలాంటి కార్యక్రమాలు కీలక పాత్ర పోషిస్తాయన్నారు.ఈ కార్యక్రమంలో మండల్ ప్రెసిడెంట్ వివేక్ రెడ్డి,జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటరామ్ రెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లయ్య,బహుదూర్ శ్రీనివాస్,లక్ష్మి నారాయణ,

మార్కెట్ డైరెక్టర్ మాధవ్,స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు,మహిళా సంఘాల సభ్యులు, యువకులు,గ్రామస్థులు పాల్గొన్నారు.

# ముస్లిం సోదరులకు బక్రీద్ శుభాకాంక్షలు తెలిపిన జిల్లా ఎస్పీ టి.శ్రీనివాసరావు




**గద్వాల మే 27(ప్రజా జ్యోతి):**

త్యాగం,సహనం,సోదరభావానికి ప్రతీకైన బక్రీద్ పండుగను ఆనందోత్సాహాలతో,ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని జిల్లా ఎస్పీ టి. శ్రీనివాసరావు జిల్లా ప్రజలకు,ముఖ్యంగా ముస్లిం సోదర సోదరీమణులకు పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా ఆయన బక్రీద్ పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు. బక్రీద్ పండుగ త్యాగం,ప్రేమ,దయ,సోదరభావం వంటి గొప్ప మానవీయ విలువలను చాటిచెప్పే పవిత్రమైన పర్వదినమని పేర్కొన్నారు.కుటుంబ సభ్యులు,బంధుమిత్రులతో కలిసి ప్రతి ఒక్కరూ సుఖ సంతోషాలతో,ఆనందంగా బక్రీద్ పండుగను జరుపుకోవాలని జిల్లా ఎస్పీ ఆకాంక్షించారు.

# రైతులకు ఇబ్బందులు లేకుండా వరి కొనుగోళ్లు జరగాలి

**-మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి**
**-రైతులు నష్టపోకుండా ప్రతి కొనుగోలు కేంద్రంలో ప్రత్యేక చర్యలు**
**-వరి కొనుగోలు ప్రక్రియ జూన్ 15 నాటికి పూర్తి**
**-జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్**



నాగర్ కర్నూల్ : మే 27(ప్రజా జ్యోతి)
రాష్ట్రంలో అకాల వర్షాల కారణంగా రైతులు ఎట్టి పరిస్థితుల్లోనూ నష్టపోకుండా ప్రభుత్వం పూర్తిస్థాయిలో అండగా నిలుస్తుందని తడిసిన వరి ధాన్యాన్ని కూడా ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని రైతులకు భరోసా కల్పించాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కలెక్టర్లను ఆదేశించారు.వరి కొనుగోళ్ల ప్రక్రియను వేగవంతంగా,పారదర్శకంగా నిర్వహించి రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు సమన్వయంతో పనిచేయాలని రాష్ట్రవ్యాప్తంగా వరి కొనుగోళ్ల పురోగతి,కొనుగోలు కేంద్రాల నిర్వహణ,రైతులకు చెల్లింపులు,ధాన్యం నిల్వలు,రవాణా ఏర్పాట్లు, అకాల వర్షాల ప్రభావం నేపథ్యంలో చేపడుతున్న చర్యలపై హైదరాబాద్ నుండి జిల్లాల కలెక్టర్లతో రాష్ట్ర సివిల్ సప్లై శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి,ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా బుధవారం సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ సమావేశానికి నాగర్‌కర్నూల్ కలెక్టరేట్ నుండి జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్,జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జీ పాటిల్ పాల్గొన్నారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో వరి కొనుగోలు ప్రక్రియను జూన్ 15వ, తేదీ నాటికి పూర్తి చేస్తామని,నాగర్ కర్నూల్ జిల్లాలో వరి కొనుగోళ్ల కోసం చేపట్టిన ప్రత్యేక ఏర్పాట్లు,కొనుగోలు కేంద్రాల నిర్వహణ,రైతులకు కల్పిస్తున్న



సౌకర్యాలు,ధాన్యం సేకరణ పురోగతి, అకాలవర్షాల ప్రభావంతో తీసుకుంటున్న చర్యలపై జిల్లా కలెక్టర్ సమగ్ర వివరాలను వివరించారు.
రాత్రి జిల్లాలో కురిసిన అకాల వర్షాల కారణంగా పలు ప్రాంతాల్లో వరి ధాన్యం తడిసిన పరిస్థితి ఏర్పడిందని కలెక్టర్ తెలిపారు.రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని,ప్రభుత్వం తడిసిన ధాన్యాన్ని కూడా కొనుగోలు చేసేలా స్పష్టమైన మార్గదర్శకాలు జారీ చేసినట్లు వివరించారు. రైతులు నష్టపోకుండా ప్రతి కొనుగోలు కేంద్రంలో ప్రత్యేక చర్యలు చేపట్టామని,ధాన్యం రక్షణ కోసం టార్పాలిన్లు,నిల్వ సదుపాయాలు,వేగవంతమైన తరలింపు ఏర్పాట్లు చేసామని జిల్లాలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా మౌలిక వసతులు కల్పిస్తున్నామని హమాలీల అందుబాటు,గన్నీ బ్యాగుల సరఫరా,ధాన్యం నిల్వకు అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేసామని రైతులు కేంద్రాలకు తీసుకువచ్చే ధాన్యాన్ని ఆలస్యం లేకుండా వెంటనే కొనుగోలు చేసి మిల్లులకు తరలించేలా అధికారులు పర్యవేక్షణ చేస్తున్నారని ధాన్యం కొనుగోలు ప్రక్రియలో ఎక్కడా ఆటంకాలు తలెత్తకుండా రెవెన్యూ,సివిల్ సప్లై,వ్యవసాయ, మార్కెటింగ్ తదితర శాఖలు సమన్వయంతో పనిచేస్తున్నాయని కొనుగోలు కేంద్రాలలో ప్రత్యేక అధికారులను నియమించి రైతుల సమస్యలను పరిష్కరించేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ సమావేశంలో అదనపు కలెక్టర్ అమరేందర్,దేవ సహాయం సంబంధిత శాఖల ఉన్నతాధికారులు,జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

# ధన్వాడలో చేనేత కార్మికుల ప్లాట్ల కుంభకోణం!

**- నిబంధనలకు విరుద్ధంగా చేనేత కార్మికుల ప్లాట్ మూడో వ్యక్తికి రిజిస్ట్రేషన్**
**- కలెక్టర్ యాక్ట్ ప్రకారం ప్రభుత్వ భూమే.. అయినా ఇంటి నంబర్ కేటాయించిన పంచాయతీ కార్యదర్శి!**
**- గతంలో డూప్లికేట్ అన్న అధికారులే.. ఇప్పుడు వారికే అనుకూలంగా రిపోర్టులు ఇవ్వడంపై బాధితుల మండిపాటు**
**- ఏడాది కాలంగా ఎంపీడీవో, తహసిల్దార్ కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నా అందని న్యాయం**
**- కలెక్టరేట్, డీపీఓ కార్యాలయాల చుట్టూ బాధితుల ప్రదక్షిణలు.. ఉన్నతాధికారులు స్పందించాలని డిమాండ్**

నారాయణపేట ప్రతినిధి మే 27 (ప్రజా జ్యోతి)
నారాయణపేట జిల్లా ధన్వాడ మండల కేంద్రంలోని బీసీ కాలనీలో 1987లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేనేత కార్మికులకు కేటాయించిన ప్లాట్లను నిబంధనలకు విరుద్ధంగా అక్రమంగా రిజిస్ట్రేషన్ చేశారని బాధితులు ఆరోపించారు. సర్వే నంబర్ 254లో చేనేత కార్మికుడైన దివంగత కడదాసు గోవిందు (సన్నాఫ్ లక్ష్మయ్య)కు ప్రభుత్వం ప్లాట్ నంబర్ 28ని కేటాయించింది. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఈ స్థలం వారసత్వంగా ఆయన పిల్లలకు చెందాల్సి ఉండగా, పంచాయతీ కార్యదర్శి నిబంధనలకు విరుద్ధంగా ఇంటి నంబర్, అసైన్డ్ నంబర్ కేటాయించి, కోడలి పేరు మీదుగా మూడో వ్యక్తికి రిజిస్ట్రేషన్ చేయించారని బాధితులు ధ్వజమెత్తారు. ఈ అక్రమాలపై గత ఏడాది కాలంగా ఎంపీడీవో, ఎంపీఓ, తహసిల్దార్ కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నా




అధికారులు స్పందించడం లేదని బాధితులు కడదాసు సదానంద్ (సన్నాఫ్ హనుమంతు), కడదాసు విజయలక్ష్మి ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో మండల ఆర్ఐ, తహసిల్దార్ కార్యాలయ అధికారులు కడదాసు సుజాత (వైఫ్ ఆఫ్ రాము)కు సంబంధించిన సర్టిఫికెట్లు డూప్లికేట్ అని, తహసిల్దార్ రికార్డుల్లో వీరి పేరు ఎక్కడా నమోదు కాలేదని స్పష్టం చేశారని.. కానీ ఇప్పుడు మళ్లీ వారికే అనుకూలంగా రిపోర్టులు ఇవ్వడం వెనుక ఉన్న అంతర్యమేమిటని ప్రశ్నించారు. కలెక్టరేట్ రికార్డుల ప్రకారం సర్వే నంబర్ 254 ప్రభుత్వ భూమి అయినప్పటికీ, పంచాయతీ కార్యదర్శి ప్రైవేటు వ్యక్తులకు రిజిస్ట్రేషన్ చేయడం వెనుక పెద్ద కుంభకోణం దాగి ఉందన్నారు. పేదలకు న్యాయం చేయాల్సిన అధికారులే అక్రమార్కులకు కొమ్ముకాయడం ఎంతవరకు న్యాయమని వారు ప్రశ్నించారు. జిల్లా కలెక్టర్, జిల్లా డిపిఓలు వెంటనే స్పందించి, బాధితులకు రావాల్సిన వారసత్వ ప్లాటును ఇప్పించాలని, అక్రమాలకు పాల్పడిన గ్రామ పంచాయతీ కార్యదర్శిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# 17వవార్డులో జేరిపోతుల కలకలం



నాగర్ కర్నూల్ : మే 27(ప్రజా జ్యోతి)

నాగర్ జిల్లా కేంద్రంలోని 17వ,వార్డులో రెండు జెరిపోతులు కలకలం శృష్టించాయి.డాక్టర్.శ్రీనివాసులు ఇంటి ముందు తిరుగుతున్న రెండుజేరి పోతు పాములను కాలనీ వాసి పిడికిల్ల శ్రీనివాసులు గమనించడంతో ఘటన వెలుగులోకిరావడంతో స్నాక్ క్యాచర్ వంశీ కి సమాచారంఇవ్వగా స్నేక్ క్యాచర్ వంశీ వెంటనే స్పందించి పాములను పట్టుకుని సురక్షిత ప్రాంతంలో విడిచిపెట్టడంతో కాలనీ వాసులు హర్షం వ్యక్తం చేశారు.పాములు ఎవరికి హాని చేయవని రెచ్చగొడితేనే ప్రతిఘటిస్తాయని పాములు కనిపిస్తే చంపకుండా 9703476691కు సమాచారం ఇవ్వాలని వంశీ కోరారు.

# ఘనంగా మహిళా వారోత్సవాలు

**-మహిళల సాధికారతే ప్రభుత్వ లక్ష్యం -ఎమ్మెల్యే డాక్టర్.రాజేష్ రెడ్డి**



**నాగర్ కర్నూల్ : మే 27(ప్రజా జ్యోతి)**
ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళికలో భాగంగాబుధవారం నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని సాయి గార్డెన్స్‌లో మహిళా వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యకమానికి ఎమ్మెల్యే డాక్టర్.రాజేష్ రెడ్డి హాజరైన మహిళా సంఘాలకు ఇందిరా మహిళా శక్తి చీరలను పంపిణీ చేశారు.ఈ సందర్బంగా ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి మాట్లాడుతూ మహిళల సాధికారతే ప్రభుత్వ లక్ష్యం అని స్వయం ఉపాధితో మహిళలు ఆర్థికంగా ఎదగాలని మహిళా సంఘాలకు ప్రభుత్వం పూర్తి ప్రోత్సాహం అందిస్తుందని,ప్రతి మహిళ ఆత్మవిశ్వాసంతో ముందుకు రావాలని జూన్ 3న,మహిళా శక్తి భవనాన్ని మంత్రి సీతక్క చేతుల మీదుగా ప్రారంభోత్సవం చేస్తామన్నారు.
పార్టీలకు అతీతంగా ప్రజా సేవే మా లక్ష్యమనిప్రజల సంక్షేమానికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానన్నారు.కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, మహిళా సంఘాల సభ్యుల పాల్గొన్నారు.

# మంత్రికి వినతి పత్రం సమర్పించిన కార్మికులు



**కొల్లాపూర్ మే 27 ప్రజా జ్యోతి**
కొల్లాపూర్ పట్టణ మంత్రి క్యాంపు కార్యాలయం దగ్గర మున్సిపల్ కార్మికులు మంత్రికి వినతి పత్రం అందజేసిన పారిశుద్ధ్య కార్మికులు.
మున్సిపల్ కార్మికుల నెలవారి వేతనాల విషయంలో మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావుకి వినతి పత్రం అందజేసిన మున్సిపల్ ఔట్ సోర్సింగ్ సిబ్బంది మరియు పారిశుద్ధ్య కార్మికులు,కొల్లాపూర్ మున్సిపాలిటీ ఔట్ సోర్సింగ్ సిబ్బంది పారిశుద్ధ్య కార్మికులు తమకు నెలవారీ జీతాలు అందక చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని అలా జరగకుండా నెలవారి జీతాలు అందే విధంగా మంత్రి చొరవ తీసుకోవాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు.
అందుకు మంత్రి సానుకూలంగా స్పందిస్తూ మున్సిపాలిటీ ఆదాయ వనరుల పై సాధ్యాసాధ్యాలను పరిశీలించి కచ్చితంగా ప్రతినెలా జీతాలు అందేవిధంగా చూస్తానని మాటిచ్చారు.ఈ సందర్బంగా కొల్లాపూర్ మున్సిపాలిటీని పారిశుద్ధ్యంగా ఉంచటానికి పారిశుద్ధ్య కార్మికులు చేస్తున్న సేవల పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. వారితో పాటు పారిశుద్ధ్య కార్మికులు ఉన్నారు.

# స్వయం ఉపాధి సాధనలో మహిళా సంఘాల పాత్ర కీలకం


**నాగర్ కర్నూల్ :: మే 27(ప్రజా జ్యోతి)**
తిమ్మాజిపేట మండలం బుద్ధసముద్రం గ్రామంలో నూతనంగా నిర్మించిన మహిళా సంఘం భవన ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే కూచుకుళ్ల రాజేష్ రెడ్డి పాల్గొన్నారు.ఈ
సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళల ఆర్థికాభివృద్ధి,స్వయం ఉపాధి సాధనలో మహిళా సంఘాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని గ్రామీణ మహిళలు సంఘాలతో స్వావలంబన సాధిస్తూ కుటుంబ ఆర్థిక పరిస్థితిని మెరుగుపరచేందుకు కృషి చేస్తున్నాయని మహిళల అభివృద్ధే సమాజ అభివృద్ధికి పునాది అని ప్రభుత్వం మహిళా సంఘాల బలోపేతానికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని,మహిళల సదుపాయాలకు నిరంతరం కృషి చేస్తామన్నారు.అనంతరం గ్రామ ప్రజలు, మహిళా సంఘ సభ్యులు ఎమ్మెల్యేకు స్వాగతం పలికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల్ ప్రెసిడెంట్ వివేక్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి వెంకటరామ్ రెడ్డి,కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లయ్య, బహుదూర్ శ్రీనివాస్,సర్పంచ్ రామాంజనేయులుపర్వతయ్య,అనుసూయమ్మ,ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు,మహిళా సభ్యులు,గ్రామ పెద్దలు పాల్గొన్నారు.



# సీఎం సొంత మండలంలో రైతుల కోసం మహా ధర్నా

**వంగూర్ మే 27 (ప్రజా జ్యోతి)**

నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గం వంగూరు మండలంలో బుధవారం రైతు మహాధర్నాను విజయవంతం చేయడం జరిగింది. సీఎం సొంత మండలంలో రైతులు ఆరుకాలం కష్టపడి పండించిన పంటను కొనుగోలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని మాజీ శాసనసభ్యులు మర్రి జనార్దన్ రెడ్డి ఈ సభా వేదికగా ధ్వజమెత్తారు. వంగూరు మండలంలో రైతులు వరి మరియు మొక్కజొన్న ధాన్యాలను కొనుగోలు చేయకపోవడమే కాకుండా, మిల్లర్లు , క్వింటాల్ కి 8 నుంచి 12 కిలోలు తరుగు తీస్తున్నారు. అకాల వర్షాల కారణంగా తడిసిన ధాన్యాన్ని వెంటనే కాంగ్రెస్ ప్రభుత్వం కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. టిఆర్ఎస్ ప్రభుత్వం లో యూరియా కోసం ఎప్పుడు రైతులు ఇబ్బంది పడలేదని పేర్కొన్నారు. అలాగే ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంతో మండలంలో ఎలాంటి అభివృద్ధి జరగలేదని ఒక కొండారెడ్డిపల్లి మాత్రమే అభివృద్ధి జరిగిందని, మిగతా మండలాల్లో, గ్రామాల్లో జిల్లాల్లో ఎలాంటి అభివృద్ధి నోచుకోలేదని స్పష్టం చేశారు. సీఎం సొంత మండలంలో ధాన్యాన్ని అమ్ముకోవడానికి ఇబ్బంది పడుతుంటే రాష్ట్ర పరిస్థితి ఏ విధంగా ఉందో అర్థం చేసుకోవచ్చు అని వాపోయారు. కాంగ్రెస్ ప్రభుత్వం మహిళకు 2500, పింఛన్లు 4000, సిలిండర్ 500 అని చెప్పి జనాన్ని మోసం చేశారని, అలాగే రైతులకు రైతుబంధు కూడా ఇవ్వలేని పరిస్థితి లో



ఉందని మళ్లీ వచ్చేది బిఆర్ఎస్ ప్రభుత్వం అని మళ్లీ సీఎం కేసీఆర్ అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు మర్రి జనార్దన్ రెడ్డి, బిఆర్ఎస్ రాష్ట్ర సెక్రెటరీ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, కల్వకుర్తి మాజీ శాసనసభ్యులు జయపాల్ యాదవ్, గోలి శ్రీనివాస్ రెడ్డి, శ్రీకాంత్ భీమా వంగూరు మండల సీనియర్ నాయకులు గణేష్ రావు, కేటీఆర్ రాష్ట్ర సమితి అధ్యక్షుడు అంకు సురేందర్, వివిధ గ్రామాల సర్పంచులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# సీపీఎస్ ఉద్యోగుల రిటైర్మెంట్ అనంతరం కూడా ఈహెచ్ఎస్ వర్తింపచేయాలి

## టీఎస్సీపీఎస్ఈయూ మహబూబ్‌నగర్ జిల్లా అధ్యక్షులు కేఎం చంద్రకాంత్

గండీడ్, మే 27: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయబోతున్న ఎంప్లాయిస్ హెల్త్ స్కీమ్ (ఈహెచ్ఎస్)లో సీపీఎస్ ఉద్యోగులకు తీవ్ర అన్యాయం జరుగుతోందని టీఎస్సీపీఎస్ఈయూ మహబూబ్‌నగర్ జిల్లా అధ్యక్షులు కేఎం చంద్రకాంత్ అన్నారు. టీఎస్సీపీఎస్ఈయూ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు బుధవారం గండీడ్ మండల తహశీల్దార్ మల్లికార్జున్‌రావుకు వినతిపత్రం సమర్పించి, సీపీఎస్ ఉద్యోగులకు రిటైర్మెంట్ అనంతరం కూడా ఈహెచ్ఎస్ సదుపాయం కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సీపీఎస్ ఉద్యోగుల జీతాల నుంచి ఈహెచ్ఎస్ పేరుతో కోతలు విధిస్తున్నప్పటికీ, రిటైర్మెంట్ తర్వాత ఆ సదుపాయం కల్పించకపోవడం అన్యాయమన్నారు. ఉద్యోగుల జీతం వారి కష్టార్జితమని, ఉద్యోగుల స్పష్టమైన లిఖితపూర్వక సమ్మతి లేకుండా ఎలాంటి కోతలు విధించరాదని పేర్కొన్నారు.

ప్రస్తుతం అమలవుతున్న విధానంలో రిటైర్మెంట్ అనంతరం ఈహెచ్ఎస్ వర్తింపజేయకపోతే, ప్రభుత్వం అందించే 1.5 శాతం మ్యాచింగ్ గ్రాంట్ మొత్తాన్ని ఉద్యోగుల జీతం లేదా ఖాతాల్లో నేరుగా జమ చేయాలని డిమాండ్



చేశారు. ఉద్యోగుల సమస్యలపై ప్రభుత్వం సానుకూలంగా స్పందించి తక్షణ చర్యలు తీసుకోవాలని, లేనిపక్షంలో యూనియన్ ఆధ్వర్యంలో దశలవారీ ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో టీఎస్సీపీఎస్ఈయూ రాష్ట్ర ఐటీ సెల్ కన్వీనర్ గడ్డం వెంకటేష్, మండల ప్రధాన కార్యదర్శి లక్ష్మయ్య, మండల బాధ్యులు బాలయ్య, బి. నర్సింలు, శ్రీనివాస్ రెడ్డి, కృష్ణయ్య, కొండయ్య, వెంకట్రాములు, విజయ్‌కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# చెన్నైపల్లి గ్రామానికి త్రాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం

## ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి నిధులతో బోర్ ఏర్పాటు

గండీడ్, మే 27 (ప్రజా జ్యోతి): గండీడ్ మండలంలోని చెన్నైపల్లి గ్రామ సమీపంలో త్రాగునీటి సమస్య తీవ్రంగా ఉందని గ్రామస్తులు తెలియజేయగా, వెంటనే స్పందించిన చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి తన ఎంపీ నిధుల నుండి రూ.2 లక్షలు కేటాయించి బోర్ వేయించారు. గ్రామ సమీపంలోని తమ కులదైవం గుడి వద్ద బోర్ ఏర్పాటు చేయడంతో గ్రామ ప్రజలకు త్రాగునీటి ఇబ్బందులు తొలగిపోవడంతో పాటు, గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేస్తూ ఎంపీకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

గ్రామాల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని, గ్రామపంచాయతీలకు వచ్చే నిధులు కూడా కేంద్ర ప్రభుత్వం ద్వారానే అందుతున్నాయని నాయకులు పేర్కొన్నారు. ప్రజలు సమస్యను తెలియజేసిన వెంటనే స్పందించి తక్షణమే బోర్ ఏర్పాటు చేయించడం భారతీయ జనతా పార్టీ ప్రజల పట్ల ఉన్న నిబద్ధతకు నిదర్శనమని అన్నారు.

బీజేపీ ప్రభుత్వం గ్రామీణాభివృద్ధి, మౌలిక వసతుల కల్పన, త్రాగునీటి సౌకర్యాల మెరుగుదల కోసం కృషి చేస్తోందని, ప్రతి గ్రామం అభివృద్ధి చెందాలన్నదే పార్టీ లక్ష్యమని నాయకులు తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారంలో బీజేపీ ఎల్లప్పుడూ ముందుంటుందని, గ్రామ ప్రజలకు అండగా నిలుస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో గండీడ్ మండల బీజేపీ అధ్యక్షుడు విజయ్ కుమార్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి మల్కయ్య, ఉపాధ్యక్షులు ఎన్. భద్రేశ్వర్, నర్సింలు, నరహరెడ్డి, కృష్ణ, భాస్కర్, రామ్ నాయక్, రాజు నాయక్, దేశ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.



# బక్రీద్ పర్వదినాన్ని భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలి

## -జిల్లా ప్రజలకు బక్రీద్ పర్వదిన శుభాకాంక్షలు
## -జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్

**నాగర్ కర్నూల్ : మే 27(ప్రజాజ్యోతి)**



ముస్లిం సోదరులు భక్తిశ్రద్ధలతో జరుపుకునే బక్రీద్‌పర్వదినం త్యాగానికి,విశ్వాసానికి,సేవాభావానికి ప్రతీకగా నిలుస్తుందని జిల్లా కలెక్టర్ సూచించారు.బక్రీద్ పండుగ మనిషిలో మానవత్వాన్ని,పరస్పర సహకారాన్ని,సౌభ్రాతృత్వాన్ని పెంపొందించే గొప్ప సందేశాన్ని అందిస్తుందని,సమాజంలోని అన్ని వర్గాల ప్రజలు మతసామరస్యాన్ని కాపాడుతూ గౌరవ భావంతో ఈ పండుగను ఆనందోత్సాహాల మధ్య జరుపుకోవాలని దానధర్మాలు,పేదలకు సహాయం చేయడం,అవసరమైనవారికి అండగా నిలవడం వంటి విలువలను బక్రీద్ పండుగ ప్రతిబింబిస్తుందని,మానవ సేవే మహోన్నతమైన సేవ అనే భావనతో ప్రజలు సేవా కార్యక్రమాల్లో పాల్గొనాలని కలెక్టర్ పిలుపునిచ్చారు.జిల్లాలో శాంతి భద్రతలు,సామరస్యమైన వాతావరణంనెలకొనాలని,ప్రతి కుటుంబంలో ఆనందం, ఆరోగ్యం,ఐశ్వర్యం వెల్లివిరియాలని,ముస్లిం సోదరులు సంప్రదాయబద్ధంగా,ప్రశాంతమైన వాతావరణంలో పండుగను నిర్వహించుకోవాలని సూచించారు.అంతేకాకుండా,ప్రజలు పరస్పర ప్రేమాభిమానాలను పంచుకుంటూ సామాజిక ఐక్యతను బలోపేతం చేయాలని,బక్రీద్ పండుగ జిల్లా ప్రజల జీవితాల్లో సుఖసంతోషాలు నింపి జిల్లా అభివృద్ధి పథంలో మరింత ముందుకు సాగాలని ఆకాంక్షిస్తూ మరోసారి బక్రీద్ పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు.

# ప్రభుత్వ ఆసుపత్రి కాన్పులు జరిగేలా గర్భిణీలను ప్రోత్సహించాలి

## -మాతాశిశు సంరక్షణ అధికారి లక్ష్మణ్ నాయక్

**నాగర్ కర్నూల్ : మే 27(ప్రజా జ్యోతి)**

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ద్వారా నాగర్కర్నూల్ ప్రభుత్వ సాధారణ ఆసుపత్రిలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన హెల్ప్ డెస్క్ సేవలను బుధవారం మాతా శిశు సంరక్షణ ప్రోగ్రాం అధికారి డాక్టర్ పి. లక్ష్మణ్ నాయక్ ఆకస్మిక తనిఖీ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వస్తున్న ప్రతి గర్భిణికి హెల్ప్ డెస్క్ సేవలు వినియోగపడాలని,ప్రతి గర్భిణీని తప్పనిసరిగా ప్రభుత్వ ఆసుపత్రిలోనే సుఖ ప్రసవం పొందే విధంగా ప్రోత్సహించాలని సిబ్బందికి సూచించారు.గర్భిణీ స్త్రీలకు అందే సేవలను రికార్డులను పరిశీలించి ప్రసవానికి వచ్చే గర్భిణీలకు 108 లేదా 102 సేవలు తప్పనిసరిగా వినియోగించాలని,ఆసుపత్రిలో కాన్పు అయిన తర్వాత ఇంటికి చేరచ్చుటకు 102 వాహనాన్ని తప్పనిసరిగా వినియోగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డెమో రాజగోపాల చారి,ఓరుగంటి శ్రీనివాసులు,నరసింహ,మాస్టర్ ఆఫ్ సోషల్ వర్కర్ జ్యోతి,హెల్ప్ డెస్క్ ఇంచార్జ్ యాదగిరి,సుజాత,102 వాహన జిల్లా మేనేజర్ శ్రీను,తదితరులు పాల్గొన్నారు.

